ChimataMusic.com
Patha Patala Parnasala

# రాశాను ప్రేమలేఖలెన్నో.. దాచాను ఆశలన్ని నీలో

చిత్రం: శ్రీదేవి (1970)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: జి.కె. వెంకటేష్

గీత రచయిత: దాశరధి

---

పల్లవి:

రాశాను ప్రేమలేఖలెన్నో.. దాచాను ఆశలన్ని నీలో

భువిలోన మల్లియలాయె.. దివిలోన తారకలాయె.. నీ నవ్వులే

రాశాను ప్రేమలేఖలెన్నో.. దాచాను ఆశలన్ని నీలో

భువిలోన మల్లియలాయె.. దివిలోన తారకలాయె.. నీ నవ్వులే

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

కొమ్మల్లో కోయిలమ్మ ఓయన్నదీ..

కొమ్మల్లో కోయిలమ్మ ఓయన్నదీ

నా మనసు నిన్నే తలచి ఓయన్నది

మురిపించే ముద్దులు రాలి మొగ్గేసింది

చిన్నారి చెక్కిలికేమో సిగ్గేసింది

రాశాను ప్రేమలేఖలెన్నో.. దాచాను ఆశలన్ని నీలో

భువిలోన మల్లియలాయె.. దివిలోన తారకలాయె.. నీ నవ్వులే

చరణం 2:

నీ అడుగుల సవ్వడి ఉంది నా గుండెలో

ఊహూ..

నీ చల్లని రూపం ఉంది నా కనులలో

హో....

నాలోని సోయగమంతా విరబూసెలే

నాలోని సోయగమంతా విరబూసెలే

మన కోసం స్వర్గాలన్నీ దిగివచ్చెనులే

రాశాను ప్రేమలేఖలెన్నో.. దాచాను ఆశలన్ని నీలో

భువిలోన మల్లియలాయె.. దివిలోన తారకలాయె.. నీ నవ్వులే

చరణం 3:

ఊ..ఊఊ..ఊఊఊ......

అందాల పయ్యెద నేనై ఆటాడనా..

కురులందు కుసుమం నేనై చెలరేగనా

BhimataMusic.com
Patha Patala Parnasala

నీ చేతుల వీణను నేనై పాట పాడనా

నీ పెదవుల గుసగుస నేనై పొంగిపోదునా

రాశాను ప్రేమలేఖలెన్నో..

దాచాను ఆశలన్ని నీలో..

లాలాలా.. లాలల లాలా.. లాలాలా.. లాలల లాలా..

లాలాలా

భువిలోన మల్లియలాయె.. దివిలోన తారకలాయె.. నీ నవ్వులే